క్లుప్తంగా

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



భిక్కనూరు: భిక్కనూరుకు చెందిన 30 మంది మైనార్టీ యువకులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో స్థానిక దర్గా కమిటీ సభ్యులు ముజాహీద్, పర్వేజ్, పాజిల్, బారీ, సలీమ్, సింగిల్‌విండో డైరెక్టర్ సాజిద్, నేతలు మద్దురి రవి తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ప్రారంభం



రాజంపేట: మండలంలోని పొందుర్తి గ్రామంలో మంగళవారం హైమాస్ట్ లైట్లను సర్పంచ్ పని గంగకిషన్, ఎంపీటీసీ బాల్‌రాజ్ గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎల్లయ్య, పెంటయ్య, విఠల్, రాజ్‌కుమార్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

యాత్రను విజయవంతం చేయాలి



కామారెడ్డి టౌన్: టీజేఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో బుధ, గురువారం వరంగల్‌లో చేపడుతున్న తెలంగాణ బచావో యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ కోరారు. వాటికి సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, ఉపాధ్యక్షుడు పూల్‌సింగ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను నిత్యం సందర్శించాలి



బాన్సువాడ రూరల్: ఉద్యోగ, ఉపాధి కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులు నిత్యం గ్రంథాలయాలను సందర్శించి విజ్ఞానం పొందాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన బోర్లం గ్రామంలో ఎంపీపీ నీరజ, సర్పంచ్ సరళ, ఎంపీటీసీ శ్రావణితో కలిసి నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, ఎజాస్, పాతబాలక్రిష్ణ, రాజేశ్వర్‌గౌడ్, నర్సింహులు, శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, జలీల్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

బాన్సువాడ రూరల్: ప్రతి ఒక్కరు కలిసిమెలసి పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆర్డీవో రాజాగౌడ్ సూచించారు. మంగళవారం డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డి, సీఐ మహేందర్‌రెడ్డిలతో కలిసి మండల కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. శాంతి, సామరస్యం కోసం కృషి చేయాలన్నారు. గోవధ నిషేధ చట్టం ప్రకారం పశువుల వ్యాపారులు నడుచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.

నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

కామారెడ్డి అర్బన్: కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పతంజలి యోగా సమితి, జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్‌ల సహకారంతో బుధవారం కలెక్టరేట్ సమీపంలో ఉన్న యోగా భవన్‌లో యోగా దినోత్సవం నిర్వహించనున్నట్టు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ క్షేత్ర ప్రచార అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు.

వర్ని మండల కిసాన్ కేత్ అధ్యక్షుడి నియామకం

వర్ని: కాంగ్రెస్ పార్టీ వర్ని మండల కిసాన్ కేత్ అధ్యక్షుడిగా జాకోర గ్రామానికి చెందిన శనిగరం కిషన్‌ను అధిష్టానం నియమించింది. జిల్లా కేంద్రంలో మంగళవారం నియామకపత్రాన్ని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, కిషన్‌కు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ కేత్ అధ్యక్షులు ముప్ప గంగారెడ్డి, బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాసుల బాలరాజు, వర్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ బాబా తదితరులు పాల్గొన్నారు.

చదువు లేకపోతే జీవితం శూన్యం

- పోటీకి తగ్గట్టుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం
- పేద విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు
- విద్యా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, జాజాల సురేందర్



మత్తమాలలో విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఎంపీపీ మాధవి, తదితరులు



ఇసన్నపల్లిలో విద్యార్థులకు పుస్తకాలు..



నాగిరెడ్డిపేటలో..



కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లిలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

సాక్షి, కామారెడ్డి/నెట్‌వర్క్: ఇంగ్లిష్ చదువు ప్రాధాన్యతను సీఎం కేసీఆర్ గుర్తించి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టారని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. చదువు లేకపోతే జీవితం శూన్యం అని పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవ కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు పుస్తకాలు,రాగి జావ పంపిణీ చేశారు. గ్రామంలో రూ.90 లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మనం పడ్డ కష్టాలు మన పిల్లలకు పడద్దంటే వారిని చదివించాలన్నారు. తిమ్మక్‌పల్లిలో త్వరలో రిజర్వాయర్ నిర్మిస్తామన్నారు. అడిషన్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే మాట్లాడుతూ కష్టపడి చదివి కలెక్టర్ కావాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబుద్దీన్, ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు, వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్, సర్పంచ్ జ్ఞానేశ్వర్, ఎంఈవో ఎల్లయ, ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంపీవో మలహరి పాల్గొన్నారు. బిచ్కుందలో డిగ్రీ, కస్తూర్బా పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను, ఇంటర్ కళాశాలను ఎమ్మెల్యే హన్మంత్ సింధే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ పటేల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, ప్రిన్సిపాల్ చంద్ర ముఖర్జీ పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విద్యా దినోత్సవ వేడుకలను ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా నిర్వహించారు.



టీఎస్ఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో..



కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో..



దోమకొండలో..



కొండాపూర్‌లో..



రామారెడ్డిలో ర్యాలీ..



బీబీపేట బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు..



ఎల్లారెడ్డి జడ్పీ బాలికల పాఠశాలలో..



రాంపూర్‌లో..

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సబ్సిడీపై గ్యాస్



గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న బాల్‌రాజ్

బాన్సువాడ: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సబ్సిడీపై రూ. 500 గ్యాస్ పంపిణీ చేయనున్నట్లు కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్ పేర్కొన్నారు. బాన్సువాడలో మంగళవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రతి రైతుకు రూ. 2 లక్షల రుణ మాఫీ, ఇల్లు లేని వారికి రూ.5 లక్షల సాయం, ఆడపిల్లలకు స్కూటీ, ఇంట్లో ఇద్దరికి రూ.5 వేల పింఛను అందజేయనున్నట్లు నాయకులు అలిబిన్‌అబ్దుల్లా, ఖలేక్, గుడాల నగేష్, సంజీవరెడ్డి, రెంజర్ల సాయిలు, గొల్ల వెంకన్న, నార్ల రఘు, కొట్టం గంగాధర్, వెంకట్‌రెడ్డి, సలీం పాల్గొన్నారు.

ముదిరాజ్‌బంధు ప్రకటించాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ

ఎల్లారెడ్డి: దళితబంధు తరహాలో ముదిరాజ్ కులస్థుల కోసం ప్రభుత్వం ముదిరాజ్ బంధును ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డిలో ఏర్పాటు చేసిన ముదిరాజ్‌ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ-డి నుంచి బీసీ-ఏ లోకి మార్చు చేయాలని కోరారు. బీసీ కుల వృత్తుల జాబితాలో ముదిరాజ్‌లను చేర్చి రూ.లక్ష సహాయం అందించాలన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ సుధాకర్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు విఠల్, ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, నాయకులు ప్యాలాల రాములు, బైండ్ల పోచయ్య, బోండ్ల సాయిలు, సంతోష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న రాజమౌళి

భిక్కనూరు: మండలంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పురాం రాజమౌళి మంగళవారం నగదు బహుమతి అందజేశారు. ఒక్కొక్కరికి రూ. 2 వేలు చొప్పున ఆయన సొంతంగా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ తున్కి వేణు. ఉప సర్పంచ్ బోడ నరేష్, ఎంపీటీసీలు సువర్ణ, చంద్రకళ, హెచ్‌ఎంలు యాదగిరి, వెంకటేశ్వర్లు పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, పీడీ హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి



షబ్బీర్ అలీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డి టౌన్: కాంగ్రెస్ హయాంలో డెయిరీ టెక్నాలజీ కళాశాల, మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాల మంజూరుకు మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఎంతో కృషి చేశారని ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఐరెనీ సందీప్, గుడుగుల శ్రీనివాస్, సిరాజుద్దీన్, ఇషాక్ షేరు, ఖదీర్, అతిక్, సర్వర్ మాజిద్, కుర్షిద్, వడ్ల సురేష్, భరత్, రాహుల్, ప్రవీణ్ రెడ్డి, బాబూలాల్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సు కోసం కృషి



రైతుబంధు మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

దోమకొండ: రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన రైతుబంధు మండల అధ్యక్షుడు తాటిపల్లి తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక రైతువేదికలో ఆయన్ను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కానుగంటి శారద, వైస్ ఎంపీపీ బాపురెడ్డి, సర్పంచ్‌లు నల్లపు అంజలి, సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీలు వెంకటలక్ష్మి, రమేష్, సింగిల్ విండో చైర్మన్ నాగరాజ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంధ్ర మధుసూధన్‌రావ్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, భిక్కనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుంచాల శేఖర్, డైరెక్టర్ వంగ లలిత పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి



బీబీపేట: కస్తూర్బాగాంధీ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను మంగళవారం జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్ పరిశీలించారు. రెండేళ్లుగా పాఠశాల భవనంలోనే కళాశాల తరగతులు నిర్వహిస్తున్నారు. కళాశాల భవనానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ సాయినాథ్, సత్యనారాయణ, ప్రిన్సిపాల్ మంగ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



రామారెడ్డి: ఉప్పల్‌వాయిలో బాచు ఎల్లయ్య అనే వ్యక్తి తన మడిగెలో అక్రమంగా దాచిన రేషన్ 3 క్వింటాళ్ల బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ డిప్యూటీ తహసీల్దార్ కృష్ణయ్య మంగళవారం పట్టుకున్నారు. బియ్యం స్వాధీనం చేసుకొని ఎల్లయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దోమకొండ: మండలంలోని ముత్యంపేటకు చెందిన లింగ ప్రవీణ్ అనే వ్యక్తి నిల్వ ఉంచిన 6 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. పట్టుకున్నారు. విజిలెన్స్ ఎన్స్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

కామారెడ్డి టౌన్: రైతులకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, ఆల్ ఇండియా కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి దేవయ్య, సీపీఐ రాష్ట్ర నాయకుడు నర్సింహారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి దశరత్, జిల్లా సమాయ కార్యదర్శి బాల్‌రాజు, రాజయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ఎల్లారెడ్డిరూరల్: బీజేపీ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం నాయకులు మంగళవారం ఎల్లారెడ్డిలో బైక్ ర్యాలీని నిర్వహించారు. కేంద్రంలో తొమ్మిదేళ్ల పాలనలో బీజేపీ చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తామని నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

లింగంపేట: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింట వివరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు దత్తురాం సూచించారు. మంగళవారం స్థానిక పెద్దమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన బీజేపీ మండల స్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం ప్రతి బూత్ కమిటీలో యోగా డే, 23న డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవం సందర్భంగా నివాళులర్పించాలని పేర్కొన్నారు. అనంతరం మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా యూత్ జిల్లా అధ్యక్షుడు బంగ్లా చైతన్యగౌడ్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మహారాజుల మురళి, రాంచందర్, బొల్లారం సాయన్న, ఎల్లమయ్య, పోశెట్టి, విష్ణువర్దన్, రాజారాం సాయిలు, గొల్ల సాయిలు, కిషన్‌నాయక్, రాములు, మోతీరాం, సంతోష్, విఠల్, నారాయణ, శంకర్, శుభాష్, రజినీకాంత్, నవీన్‌కుమార్, సంతోష్, అనిల్ పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల కోసం మడిగెలు



దుకాణ సముదాయాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్

బాన్సువాడ: పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ముందు రూ. 40 లక్షలతో నూతనంగా నిర్మించిన పీఎస్ఆర్ పోలీస్ దుకాణ సముదాయాన్ని మంగళవారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో ఎక్కువ అద్దె చెల్లించలేని చిరు వ్యాపారుల కోసం ప్రభుత్వం తరుపున మడిగెలు నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీలు శ్రీనివాస్‌రెడ్డి, అదనపు ఎస్పీ నుంచి ఎస్పీగా పదోన్నతి పొందిన అనన్య, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, ఆర్డీవో రాజాగౌడ్, డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, అంజిరెడ్డి, ఎజాస్, కృష్ణారెడ్డి, గురువినయ్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి పేదలకు వరం



పిట్లంలో చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పిట్లం: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదల పెళ్లిళ్లకు వరం అని ఎమ్మెల్యే హన్మంత్ సింధే పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 35 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రామోహన్‌రావ్, ఎంపీడీవో వేంకటేశ్వర్‌లు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్: మండలంలోని పలువురికి ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, తహసీల్దార్ దశరత్ షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



భూంపల్లిలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్

సదాశివనగర్: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని భూంపల్లిలో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంబు లలితాబాయి, ఎంపీపీ గైని అనసూయ, ఉప సర్పంచ్ పసుల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డి: యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. పాల్వంచలో గ్రంథాలయ సంస్థ చైర్మన్‌తో కలిసి ఆయన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మినుకూరి రామ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జీడిపల్లి నర్సింహారెడ్డి, సర్పంచ్ సునీత, ఎంపీటీసీ లావణ్య పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం, ఆత్మకూర్‌లలో ఎంపీపీ రాజ్‌దాస్, జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి మంగళవారం పబ్లిక్ రీడింగ్ రూమ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో యువత, నిరుద్యోగులు రీడింగ్ రూమ్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్‌లు విజిత, బాల్‌రెడ్డి, తహసీల్దార్ సయ్యద్ అహ్మద్ మస్రూర్, ఎంపీడీవో రఘు, ఎంపీవో శ్రీనివాస్, పోచారం ఉప సర్పంచ్ రవి, మాల్తుమ్మెద సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నిజాంసాగర్: గ్రామీణ ప్రాంత నిరుద్యోగులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ జ్యోతి సూచించారు. మంగళవారం మండలంలోని గోర్గల్, మహమ్మద్ నగర్ గ్రామాల్లో సర్పంచ్ దఫేదార్ బాలమణితో కలిసి ఆమె గ్రంథాలయాలను ప్రారంభించారు.

సంక్షిప్తం

గడువు పొడిగించాలి

కామారెడ్డి టౌన్: కులవృత్తుల వారి కోసం ప్రభుత్వం అందిస్తున్న రూ. లక్ష ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు గడువును పొడిగించాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ నియోజకవర్గ అభ్యర్థి సిద్ధిరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆలయ పునరుద్ధరణకు విరాళాలు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పెద్దబజార్ వేణుగోపాలస్వామి ఆలయ పునరుద్ధరణ పనులకు బొందుగుల లక్ష్మిపతి, వీరమల్లు శివరాజయ్య, పసుపునూరి రాకేష్, పంతంగి రాజులక్ష్మి, రేపూరి విజయ్, మామిండ్ల రాజకిషోర్, నవీన్, కొమిరిశెట్టి భైరయ్య, జిల్లల చిన్నగంగాధర్, బెల్లపు సునీల్ విరాళాలు ఇచ్చినట్లు ఆలయ ధర్మకర్త మధు తెలిపారు.

నవోదయలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

నిజాంసాగర్: నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి ఆగస్టు 10 తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. 5 తరగతి చదువుతున్న ఉమ్మడి జిల్లా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు

ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో..

కామారెడ్డి అర్బన్: అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ మొదటి ఏడాది ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు స్థానిక స్టడీ సెంటర్ సమన్వయకర్త రాజ్‌కుమార్ తెలిపారు. వచ్చే నెల 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు.

ధాన్యం డబ్బులు చెల్లించాలి

మాచారెడ్డి: రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి ప్రభుత్వం వెంటనే డబ్బులు చెల్లించాలి ఆల్ ఇండియా రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మాచారెడ్డిలో ఆందోళన నిర్వహించారు.

రేపు ఒలింపిక్ డే రన్

కామారెడ్డి అర్బన్: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నుంచి సరస్వతి విద్యా మందిర్ వరకు గురువారం ఒలింపిక్ డే రన్ నిర్వహిస్తున్నట్లు ఒలింపిక్ డే రన్ కన్వీనర్ రంగ వెంకటేశ్వరగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

నోటు పుస్తకాల పంపిణీ



భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు మద్ది రామక్రిష్ణారెడ్డి, మద్ది తేజస్విరెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లోని 78 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, బ్యాగులు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయశ్రీ, ఉమ, స్వప్న, నాయకులు చేపూరి రాజు, పైతరి రాజు పాల్గొన్నారు.